06ATP27_06ATP27.qxd 12-08-2024 PM 10:14 Page 1



## బదిలీపై వెళుతున్న ఎంపీడీఓ జి.వి.సుబ్బరాజుకు ఘన సన్మానం

### - ఇంచార్జ్ ఎంపీడీఓగా మండల పరిషత్ ఏఓ జయరాములు

ఉరవకొండ, ఆగస్టు 12 ప్రభాతవార్త



బదిలీపై వెళుతున్న ఎంపీడీఓ జి.వి.సుబ్బరాజును సన్మానించిన దృశ్యం

బదిలీపై వెళుతున్న ఉరవకొండ ఎంపీడీఓ జి.వి. సుబ్బరాజును ఘనంగా సన్మానించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన్ను ఎంపీపీ యం.నరసింహులుతోపాటు కార్యాలయ సిబ్బంది, మండలంలోని సచివాలయాలు సిబ్బంది శాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జి.వి.సుబ్బరాజు కర్నూల్ జిల్లా కౌతాలం మండలం నుండి బెలుగుప్ప ఎంపీడీఓగా నియమితులుకాగా ఉరవకొండ మండలం అదనపు బాధ్యతలు నిర్వహించారు. ఈక్రమంలో ప్రభుత్వం ఆయన్ను తిరిగి బదిలీ అయిన స్థానానికే ఎంపీడీఓగా నియమించగా ఆయన రిలీవ్ అయ్యారు. కొత్త ఎంపీడీఓ నియమితులు అయ్యే వరకు మండల పరిషత్ అడ్మినిస్ట్రేషన్ అధికారి జయరాములు ఇంచార్జ్ ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ చంద్రమౌళి, ఏఓ జయరాములు, హౌసింగ్ డీఈఈ హనుమప్ప, ఏఈ అశ్వర్థనారాయణ, మండల ఇంజనీర్ మణిభూషణ్, పదవీ విరమణ చేసిన మండల ఇంజనీర్ మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళలకు తెల్లరేషన్‌కార్డు మంజూరు చేయాలి

గుంతకల్లు, ఆగస్టు 12 ప్రభాతవార్త



తహాశీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

ఒంటరి మహిళలకు ప్రభుత్వం తెల్లరేషన్‌కార్డు మంజూరు చేయాలని బిజెపి పట్టణశాఖ ఆధ్వర్యంలో తహాశీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆ పార్టీ పట్టణాధ్యక్షులు వద్దే రమేష్ మాట్లాడుతూ భర్తతో చట్టపరంగా విడిపోయి పెళ్లికాక ఒంటరిగా జీవిస్తున్న వారు భర్త వదిలేయడంతో మరికొంత మంది మహిళలు ఒంటరిగా జీవిస్తున్నారన్నారు. వీరిలో చాలా మంది మహిళలు పేదరికంతో బాధపడుతున్నారని ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమపథకాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం స్పందించి ఒంటరి మహిళలకు తెల్లరేషన్‌కార్డు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె.సి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఎంకె సురేష్, కార్యదర్శి దాసరి శ్రీనివాసులు, నాయకులు శ్రీనివాస్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐఎస్‌ఎఫ్ 89వ వార్షికోత్సవ ర్యాలీ

గుంతకల్లు, ఆగస్టు 12 ప్రభాతవార్త

ఏఐఎస్‌ఎఫ్ 89వ వార్షికోత్సవ ర్యాలీ సోమవారం వేలమంది విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. బీరప్పసర్కిల్ నుండి ఎన్‌టిఆర్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం ఎస్‌కెపి జూనియర్ కళాశాలలో ఏఐఎస్‌ఎఫ్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి జెండా ఆవిష్కరణ గావించారు. విద్యారంగ పరిరక్షణ కోసం పోరాటాలు కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి, మాజీ నాయకులు నాగశేషులు, తలారి సురేష్, రామురాయల్, రాష్ట్ర సమితి సభ్యురాలు సాయిస్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తకు ఆర్థిక సాయం

గుంతకల్లు, ఆగస్టు 12 ప్రభాతవార్త



ఆర్థిక సాయం అందచేస్తున్న పురుషోత్తం

మండలంలోని నెలగొండ గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త అంజికి ఆ పార్టీ మండల అధ్యక్షులు కురుబ పురుషోత్తం 5 వేల రూపాయల ఆర్థికసాయం అందించారు. సోమవారం ఆయన స్వగృహానికి చేరుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పార్టీ అండగా వుంటుందని భరోసా కల్పించారు. గత ఐదేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న అంజిని ఎవరూ పట్టించుకోలేదని అతని పరిస్థితిని అధినేత దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పురుషోత్తం తెలిపారు.

## మృతునికి కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సాయం

గుంతకల్లు, ఆగస్టు 12 ప్రభాతవార్త



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందచేస్తున్న గుమ్మనూరు నారాయణస్వామి

అనారోగ్యంతో మృతి చెందిన అరవింద్ కుటుంబానికి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి 50 వేల రూపాయల ఆర్థికసాయం అందించారు. సోమవారం మృతుని ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి కుటుంబానికి భరోసా కల్పించారు. పార్టీ కుటుంబానికి అండగా వుంటుందని పేర్కొన్నారు.

## మాజీ సర్పంచు మృతి

గుత్తి, ఆగస్టు 12 ప్రభాతవార్త



మృతి చెందిన మాజీ సర్పంచు (ఫైల్‌ఫోటో)

మండలంలోని తురకపల్లి గ్రామ మాజీ సర్పంచు రాధాకృష్ణారెడ్డి (70) సోమవాకం మృతి చెందారు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, వైకాపా కన్వీనర్ హుసేన్‌పీరా, తదితరులు తమసంతాపాన్ని వ్యక్తం చేశారు.

## ఘనంగా డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం

గుత్తి, ఆగస్టు 12 ప్రభాతవార్త



మహిళలు ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సోమవారం మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ ఢిల్లీశ్వరి, అడిషనల్ సిడిపిఒ నాగమణి మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, తదితర మాదకద్రవ్యాలు వినియోగించడం వల్ల ఆరోగ్యం చనిపోవడమే కాకుండా కుటుంబం చిన్నాభిన్నమవుతుందన్నారు. వీటి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని వారు సూచించారు. అనంతరం వారిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడివర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## పని సర్దుబాటు ప్రక్రియను పూర్తిగా నిలివేయాలి

### - ఎంఈఓకు వినతిపత్రం అందించిన ఫ్యాప్టో నాయకులు

ఉరవకొండ, ఆగస్టు 12 ప్రభాతవార్త



మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్పకు వినతిపత్రం అందిస్తున్న ఫ్యాప్టో నాయకులు

విద్యాశాఖ నిర్వహించిన ఆన్‌లైన్ సమావేశంలో సమస్యలు గురించి ప్రస్తావించినప్పటికీ వేటినీ పరిగణిలోకి తీసుకోకుండా ఉపాధ్యాయుల సీనియార్టీ అనే ఒక చిన్న డిమాండ్ మాత్రమే పరిగణిలోకి తీసుకొని జీఓ 117, 128 ఆధారంగా చేపట్టిన పని సర్దుబాటును పూర్తిగా నిలివేయాలని ఫ్యాప్టో డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాన్నం పట్టణంలోని స్థానిక మండల వనరుల కేంద్రంలో పనిసర్దుబాటు కౌన్సిలింగ్ నిర్వహిస్తుండగా అక్కడికి వెళ్లిన ఫ్యాప్టోలోని ఏపీటీఎఫ్, యుటీఎఫ్ నాయకులు ఈమేరకు మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్పకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన సభలో ఏపీటీఎఫ్ స్టేట్ కౌన్సిలర్ బి.హనుమప్ప, జిల్లా ఉపాధ్యక్షుడు సాకే భాస్కర్, యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి బి.సంజీవకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితంగా, హడావుడిగా ఉపాధ్యాయ సంఘాలతో ఒకవైపు చర్చలు అంటూనే మరోవైపు కౌన్సిలింగ్ అంటూ గందరగోల పరిస్థితులు సృష్టిస్తోందన్నారు. పని సర్దుబాటు ప్రక్రియలో సీనియర్‌కు విల్లింగ్ అవకాశం కల్పించాలన్నారు. సీనియార్టీను లెక్కించే సమయంలో ప్యానల్ నంబర్ లేదా ర్యాంక్‌ను పరిగణిలోకి తీసుకోవాలన్నారు. పని సర్దుబాటు ప్రక్రియ మండల, డివిజన్ స్థాయి వరకే పరిమితం చేయాలని, ఉపాధ్యాయని సొంత మేనేజ్‌మెంట్‌లోగల ఖాళీలలో భర్తీ చేసిన తర్వాతనే ఇతర మేనేజ్‌మెంట్లలో నియమించాలని కోరారు. 70శాతం అంగవైకల్యం కలిగిన ఉపాధ్యాయులను పనిసర్దుబాటు ప్రక్రియ నుండి మినహాయించాలని, 2025 ఏప్రిల్ 30లోపు పదవీ విరమణ చేయు ఉపాధ్యాయులను వారి పోస్టులను పని సర్దుబాటు నుండి మినహాయించాలని, వారి పోస్టు అదనంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాండురంగ, బి.సి.ఓబన్న, నాయకులు వేణు నాగరాజు, రేణుక, రేవతి, చంద్రశేఖర్, అష్రాఫ్ వలి, యుటీఎఫ్ నాయకులు బండయ్య, ఇస్లాం బాషా తదితరులు పాల్గొన్నారు.

## 19న శ్రీకరిబసవేశ్వరస్వామి పుణ్యారాధన, వెండి రథోత్సవం

అమరాపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త



మండల సరిహద్దులో కర్ణాటక రాష్ట్రం హరిహర తాలూకాలోని ఉక్కడగాత్రి గ్రామంలో వెలసిన శ్రీకరిబసవేశ్వరస్వామి పూర్ణారాధన, వెండి రథోత్సవ వేడుకలను ఈ నెల 19వతేదీన శ్రావణమాసం మూడవ సోమవారం వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాలయ ట్రస్ట్ కమిటీ కార్యదర్శి ఎస్.సురేష్, ఉపాధ్యక్షులు నందిగౌడ్రు తెలిపారు. శ్రీకరిబసవేశ్వర స్వామి దేవాలయంలో ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి తెల్లవారుజామున అభిషేకం, అర్చనలతో పాటు విశేష పూజా కార్యక్రమాలు అర్చకులు నిర్వహించనున్నారు. అదేవిధంగా స్వామివారి గద్దుగే ఆవరణలో గణపతిహోమం, రుద్రహోమాది కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అదేవిధంగా వెండి రథోత్సవ వేడుకలతో పాటు పాలికోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించనున్నారు. అదేవిధంగా అదేరోజు రాత్రి భజన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఆంధ్ర ప్రాంతం నుండి అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఉక్కడగాత్రి హొసల్లి, గదిగెప్ప ప్రకాష్ కోటేర, బసవనగౌడ, పాళేద గదిగయ్య పాటిల్, వీరనగౌడ హలగపవన, నవర ఇందూర జిగళి, ఆనంద్‌గౌడ పటేల్, తమ్మినకట్టి, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటను పరిశీలించిన మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి

అమరాపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త



పత్తి పంటను పరిశీలిస్తున్న దృశ్యం

అమరాపురం మండలం కె.శివరం గ్రామపంచాయతీ రంగాపురం గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ నాయకుడు గుజ్జారప్ప సాగుచేసిన పత్తి పంటను తెలుగు దేశం పార్టీ మడకశిర నియోజకవర్గం ఇన్‌చార్జ్, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అత్యధిక సంఖ్యలో ఈ ప్రాంతంలో రైతులు క్రాస్ పత్తి పంటను సాగు చేస్తుండడం ద్వారా మాజీ ఎంఎల్‌సి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం గత మూడు రోజుల క్రితం గుజ్జారప్ప కుమారుని వివాహమైనందున వధూవరులను ఆయన ఆశీర్వదించారు. స్థానిక నాయకులు ఎస్‌సి, ఎస్‌టి నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, టిఎంఎస్‌ఎఫ్ కార్యదర్శి అగ్రహారం నవీన్, మాజీ ఎంపిపి సంతోష్, మాజీ సర్పంచు హనుమంతరాయ, రామన్న, శివరం గ్రామ పంచాయతీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆమిద్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో చోరీ

### - స్టోర్ రూమ్ తాళాలు బద్దలుకొట్టి క్రీడా సామాగ్రి అపహరణ

ఉరవకొండ, ఆగస్టు 12 ప్రభాతవార్త



బీరువా బద్దలు కొట్టిన దృశ్యం

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలోగల జెడ్పీ ఉన్నత పాఠశాలలో చోరీ జరిగింది. ఆదివారం పాఠశాలకు సెలవురోజు కావడంతో సాయంత్రం పాఠశాలలోకి ప్రవేశించిన దొంగలు స్టోర్ రూమ్ తాళాలు బద్దలుకొట్టి బీరువాలో భద్రపర్చిన దాదాపు 10వేల రూపాయలు విలువచేసే క్రీడా సామాగ్రిను అపహరించుకొని వెళ్లినట్లు తెలిసింది. అయితే ఈ విషయమై పాఠశాల అధికారులు పోలీసులకు ఎలాంటి పిర్యాదు చేయలేదని సమాచారం. కాగా చోరీ జరిగిన విషయం తెలియగా సోమవారం ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిర్ధార్థ బృందం పాఠశాలను సందర్శించింది. ఈ సందర్భంగా సిద్ధార్థ మాట్లాడుతూ పాఠశాలలో చోరీకు పాల్పడిన వారిని పోలీసులు అరెస్టు చేసి కఠినంగా శిక్షించి ఇలాంటి ఘనటలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు హిరణ్య, మండల నాయకులు సురేష్, నందు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు సెబ్ నేరాల్లో పట్టుబడిన వాహనాల వేలం

### - ఉరవకొండ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ పి.కిషోర్‌కుమార్

ఉరవకొండ, ఆగస్టు 12 ప్రభాతవార్త

సెబ్ నేరాల్లో స్వాధీనం చేసుకున్న వివిధ వాహనాలను ఈనెల 14వ తేదీన బుధవారం పట్టణంలోని గుంతకల్లు రోడ్డులోగల సెబ్ కార్యాలయంవద్ద బహిరంగ వేలం వేస్తున్నట్లు ఉరవకొండ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ పి.కిషోర్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. వేలాల్లో పాల్గొనదలచినవారు ఆధార్ కార్డు, పాన్ కార్డు జిరాక్స్‌లతో (జీఎస్టీ ఉండాలి) తీసుకొని 3వేల రూపాయలు డిపాజిట్ కట్టాల్సి ఉంటుందని వివరించారు.

## ఈనెల 16 నుండి సెప్టెంబర్ 21 వరకు రెవెన్యూ సదస్సులు

### - వీఆర్‌ఓలు, సర్వేయర్లతో సమావేశంలో తహాశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా

ఉరవకొండ, ఆగస్టు 12 ప్రభాతవార్త



వీఆర్‌ఓలు, సర్వేయర్లతో తహాశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా నిర్వహించిన సమావేశం దృశ్యం

గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలన్న ప్రభుత్వ ప్రాధమిక లక్ష్యంతో ఈనెల 16వ తేదీ నుండి సెప్టెంబర్ 21 వరకు మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తహాశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా తెలిపారు. సోమవారం మధ్యాన్నం ఆయన స్థానిక మండల తహాశీల్దార్ కార్యాలయంలో వీఆర్‌ఓలు, విలేజ్ సర్వేయర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 16న షేక్షానుపల్లి, 17న రాచర్ల, 20న కోనాపురం, 21న పెన్నహోబిళం, 22న లత్తవరం, లత్తవరం తండా, 23న వెలిగొండ, 24న బూదగవి, 27న రాయంపల్లి, 28న వ్యాసాపురం, 29న నెరమెట్ల, 30న నింబగల్లు, 31న రేణుమాకులపల్లిలో గ్రామసభలు జరుగుతాయన్నారు. సెప్టెంబర్ 3న పెద్దముష్టూరు, 4న చిన్నముష్టూరు. 5న ఇంద్రావతి, 6న మోపిడి, 7న ఆమిద్యాల సచివాలయం-1, 10న ఆమిద్యాల సచివాలయం-2, 11న రాకెట్ల, 12న పెద్దకౌకుంట్ల, 13న వై.రాంపురం, 14న మైలారంపల్లి, 17న ఉరవకొండ సచివాలయం-1, 18న ఉరవకొండ సచివాలయం-2, 19న ఉరవకొండ సచివాలయం-3, 20న ఉరవకొండ-4, 21న ఉరవకొండ సచివాలయం-5లో గ్రామసభలు జరుగుతాయన్నారు. గ్రామసభల్లో ప్రజలవద్ద నుండి వచ్చిన అర్జీలను స్వీకరించి వాటిని ఆర్‌టీజీఎస్ వెబ్‌సైట్‌లో పొందుపర్చి వాటిని త్వరితగతిన పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహాశీల్దార్ ఎస్.మహబూబ్ బాషా సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహాశీల్దార్లు హరిప్రసాద్, నరేష్‌కుమార్, మునీంద్ర, సర్వేయర్ రత్నాకర్‌బాబు, ఆర్ఐ రామకృష్ణ, సీనియర్ సహాయకులు సాయివంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.జి.ఎస్.ఎ ప్రణాళిక తయారీపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు మొదలైన శిక్షణ

### - వివిధ అంశాలను వివరించిన ఎంపీడీఓ జి.వి.సుబ్బరాజు

ఉరవకొండ, ఆగస్టు 12 ప్రభాతవార్త



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ జి.వి.సుబ్బరాజు

పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆర్.జి.ఎస్.ఎ కార్యాచరణ ప్రణాళిక 2024-25పై మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన 3 రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీడీఓ జి.వి.సుబ్బరాజు, ఈఓఆర్డీ పి.చంద్రమౌళి మాట్లాడుతూ శానిటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, జీపీడీపీ స్క్రూటినీ, గ్రామ పంచాయతీ పరిపాలన, ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏఓ జయరాములు, హౌసింగ్ డీఈఈ హనుమప్ప, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలపై చర్యలు తీసుకోండి

### - కలెక్టర్‌కు వినతిపత్రం అందించిన ప్రజాబలం వ్యవస్థాపకుడు ఆర్.చందునాయక్

ఉరవకొండ, ఆగస్టు 12 ప్రభాతవార్త



కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న ప్రజాబలం విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రమావత్ చందునాయక్

ప్రభుత్వ సెలవు దినాల్లో నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను నిర్వహిస్తున్న ఉరవకొండ పట్టణంలోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ప్రజాబలం విద్యార్థి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రమావత్ చందునాయక్ విన్నవించారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ఈ మేరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు.

## పుడా రేసులో ఊరువాకిలి సురేష్

పుట్టపర్తి, ఆగస్టు 12, ప్రభాతవార్త



ఊరువాకిలి సురేష్

పుట్టపర్తి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (పుడా) రేసులో యువనాయకులు కమ్మవారిపల్లికి చెందిన ఊరు వాకిలి సురేష్ ఉన్నట్లు తెలియజేశారు. యుగలం పాదయాత్రలో పలు నియోజకవర్గాలలో పాల్గొంటూ క్రియా శీలకంగా వ్యవరిస్తూ వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మంగళగిరిలో అన్నక్యాంటీన్‌కై ఆర్థిక సహాయంను నారాలోకేష్‌కు అందించామని, పాదయాత్రలో వాటర్ బాటిళ్లను కార్యకర్తల అందజేయడం జరిగిందన్నారు. అటు మంగళగిరిలో నారా లోకేష్ విజయానికి, పుట్టపర్తిలో పల్లె సింధూర రెడ్డి విజయానికి తన వంతు కృషి చేయడం జరిగిందన్నారు. వీటన్నింటి దృష్ట్యా, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మరియు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీరా వ్వాదాలతో పాటు యువనేత నారాలోకేష్ ఆశీస్సులు తనకు పుష్కలంగా ఉన్నాయని, తమకే పుడా పీఠం దక్కుతుందన్న ధీమాను ఆయన వ్యక్తం చేస్తున్నారు. అదే తరహాలో కమ్మవారిపల్లికి చెందిన శుభచంద్ర కూడా తాను పుడా పదవి కోసం బరిలో ఉన్నట్లు తెలియజేస్తున్నారు. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి విధేయునిగా, పార్టీ శ్రేయస్సుకోసం శ్రమిస్తున్నానని, అధిష్టానం తనను గుర్తించి పుడా అవకాశంకల్పించాలని అభ్యర్థిస్తున్నారు.

## టింబక్టు కలెక్టివ్ సంస్థచే సేంద్రీయ వ్యవసాయ శిక్షణ కార్యక్రమం

రామగిరి, ఆగస్టు 12 ప్రభాతవార్త

టింబక్టు కలెక్టివ్ సంస్థ గత 34 సంవత్సరాల నుంచి మహిళలు, రైతులు వికలాంగులు, పిల్లల, పర్యవరణం, వ్యవసాయ కూలీలు, కళాకారులతో పని చేయడం జరుగుతుందని సంస్థ వారు తెలిపారు. పర్యవరణంలో భాగంగా గ్రామ ఉమ్మడి వనరు అయినటువంటి నీరు వనరుల మరమ్మత్తులు, సేంద్రీయ వ్యవసాయ శిక్షణలు నిర్వహించడం జరుగిందని, ఈ కార్యక్రమం రొద్దం, రామగిరి, చెన్నేకొత్తపల్లి మ ండలాల్లోని 12 పంచాయితీలలో 16 గ్రామాలలో రాయలసీమ వాటర్ ప్రాజెక్టు కార్యక్రమం ద్వారా నిర్వహించడం జరుగుతుంది. రామగిరి మండలంలోని రామగిరి, పోలేపల్లి, శేషంపల్లి, దుబ్బార్లపల్లి గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలంలోని రామగిరి గ్రామంలో సేంద్రీయ వ్యవసాయ శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. రామగిరి గ్రామంలో ఉన్నా మొత్తం రైతులకు అందరికీ ఈ శిక్షణ ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. ఈ శిక్షణలో తయారు చేసిన కషాయాలు శిక్షణకి వచ్చిన రైతులకు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో టింబక్టు కలెక్టివ్ సంస్థ నుంచి రాయలసీమ వాటర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కె.రవి సేంద్రీయ వ్యవసాయ కోఆర్డినేటర్ సన్నప్పయ్య, కార్యకర్తలు, నారాయణస్వామి, ముత్యాలప్ప, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ వెన్నెల, రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎంపిడీఓగా రఘునాథ్ గుప్తా

గోరంట్ల, ఆగస్టు 12 ప్రభాతవార్త,



ఎంపిడిఓను సన్మానిస్తున్న దృశ్యం

గోరంట్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓగా రఘునాథ్ గుప్తా సోమవారం బాద్యతలు చేపట్టారు. ఎన్నికల సందర్భంగా కర్నూలు జిల్లాకు బదిలీ పై వెళ్లడంతో ఆయన స్థానంలో కర్నూలు జిల్లా నుండిప్రవీణ్ కుమార్‌ను గోరంట్ల ఎంపీడీఓగా బదిలీ చేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఎంపీడీఓలను ఎన్నికల ముందు పనిచేసిన స్థానాలకు బదిలీలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జ ఆరీ చేయడంతో ఆయన మళ్లీ బాద్యతలు చేపట్టారు. కార్యాలయ సిబ్బంది. పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు.

## అఖిల భారత విద్యార్థి సమాఖ్య 89వ ఆవిర్భావ దినోత్సవం

గోరంట్ల, ఆగస్టు 12 ప్రభాతవార్త,

అఖిల భారత విద్యార్థి సమ్యా 89వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గోరంట్ల పట్టనంలోని బిసి హాస్టల్ నందు విద్యార్థులతో కలిసి జెండా వందన చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఎఐఎస్‌ఎఫ్ జిల ఆల సహాయ కార్యదర్శి అరుణ్ రెడ్డి మాట్లాడుతూ ఎఐఎస్‌ఎఫ్‌కు భారతదేశంలో ఘనమైన పోరాట చరిత్ర ఉంది స్వాతంత్ర్యం రాకపూర్వమే ఉత్తర ప్రదేశ్‌లో లక్నోనగరంలో 1936 ఆగస్టు 12న ఎఐఎస్‌ఎఫ్ ఆవిర్భవించిందని, తొలిరోజుల్లో బ్రిటీష్ సామ్రాజన్యవాదులను ఈదేశం నుంచి తరిమికొట్టే ఉద్దేశంలో యువతీ, యువకుల్లో దేశభక్తి మెంటగా నింపిందన్నారు. నినాదాలతో విద్యార్థులకు మరింత చెరువ అవుతుందని అని విద్యార్థులకి వివరించి 89వ ఆవిర్భావ దినోత్సవ వుభాకాంటలు చెపారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్‌ఎఫ్ మండల కార్యదర్శి గణష్, నాయకులు రాజు, ప్రవీణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అమూల్ పాలసేకరణ లేక వీధినపడ్డ పాడిరైతు కుటుంబాలు

పుట్టపర్తి, ఆగస్టు 12, ప్రభాతవార్త



పాలుపారబోసి కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న దృశ్యం

అమూల్ పాల సేకరణ నిలిపి వేయడం మూలంగా రాయలసీమ జిల్లాల్లో లక్షలాది మంది పాడిరైతుల జీవితాలు వీధిన పడ్డాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సత్య సాయి జిల్లా అధ్యక్షులు అడపాల వేమానారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట మహిళా సహకార సంఘాల ఆధ్వర్యంలో పాడిరైతులతోకలసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వేమనారాయణ మాట్లాడుతూ, గత ప్రభుత్వం తీసుకువచ్చిన అమూల్ కంపెనీ రైతుల నుండిపాలను సేకరిస్తూ జిల్లాలో గణనీయమైన పాల దిగుబడిని సాధించేలా రైతులను ప్రోత్సహించిందని, ప్రభుత్వ మారడంతో ఉన్నఫలంగా అమూల్ కంపెనీ పాలసేకరణ ఆపివేసిందన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే పాడిరైతులకు ఆత్మహత్యలే శరణ్యమన్నారు. ఈ సందర్భంగా మహిళలు పాలను కలెక్టరేట్ ఎదుట పారబోసి తమ నిరసన తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు తమ గోడును వెల్లబోసుకున్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం నాయకులు కాశీ విశ్వేశ్వర రావు, సహకార సంఘం సభ్యులు అమరావతి మహేస్, మంజు తదితరులు పాల్గొన్నారు.

## పని సర్దుబాటులో అసంబద్ధాలను తొలగించండి

పుట్టపర్తి, ఆగస్టు 12, ప్రభాతవార్త




పి.వి.రమణారెడ్డి

ఉపాధ్యాయుల పని సర్దుబాటులో అసంబద్ధాలను తొలగించాలని శ్రీసత్య సాయిజిల్లా వైఎస్‌ఆర్‌టిఎ అధ్యక్షులు పి.వి.రమణ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదలచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పనిసర్దుబాటులో ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమౌతున్నాయని, చాలా పాఠశాలలు ఒకే ఉపాధ్యాయునితో నడపడం వల్ల బోధన కుంటుబడుతోందని, 5 తరగతులు, 18 పిరియడ్ల ఉన్నందున విద్యేతర కార్యక్రమాలు చేయడం కష్టతరమౌతున్నదని, 495 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో 3 నుండి 10వ తరగతి వరకు ఒకే తెలుగు ఉపాధ్యాయుడిని ఉంచడం, డైరీ, లెస్సన్స్ ప్లాన్, వర్క్‌బుక్ కరెక్షన్, ఇంటిపని చూడడం ఎలా సాధ్యమౌతుందన్నారు. కావున జీరో సబ్జెక్ట్ టీచర్ ఉన్న పాఠశాలలకు మాత్రమే సర్ప్లస్ టీచర్స్‌తో అదే మండలంలో నింపి, మిగిలిన వారిని ఎంఇఓల పరిధిలో అవసరమైన చోటికి పంపితే చాలన్నారు. దానికి భిన్నంగా సత్యసాయి జిల్లాఓ దాదాపు 1200 మందిని మిగులు చూపించిన అనవసరంగా వారిని ఆందోళనలకు గురి చేస్తున్నారని, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలంటూనే వారికి నచ్చినట్లు చేయడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా అధికారులు అవసరమైన పాఠశాలలకు అదే మండలాల్లోని అర్హులైన వారిచే పని సర్దుబాటు చేస్తే చాలని, దీనికి రాష్ట్ర స్థాయి నుండి చేయవలసినపని లేదని కోరారు.

## ఆలయ పర్యటన వలయం ఏర్పాటుకు ముఖ్యమంత్రి సానుకూల స్పందన

### - చరిత్ర కారుడు మైనా స్వామి

గోరంట్ల, ఆగస్టు 12 ప్రభాతవార్త,



ముఖ్యమంత్రి చంద్రబాబుకు పుస్తకాన్ని అందజేస్తున్న దృశ్యం

ఆలయ పర్యటన వలయం అభివృద్ధి గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకు ప్రాథమిక నివేదికను అమరావతిలో ఇటీవల సమర్పించినట్టు పర్యాటక రంగ నిపుణులు చరిత్ర కారుడు మైనా స్వామి చెప్పారు. శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మాధ వరాయుల గుడిలో సోమవారం నాడు విలేకరులతో ఆయన మాట్లాడుతూ సుమారు 459 కి.మీ. పొడవైన ప్రతిపాదిత వలయంలో జరుగబోవు పర్యాటన అభివృద్ధిని ముఖ్యమంత్రి కి వివరించానన్నారు. వలయం ఏర్పాటు పట్ల ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడంతో, తాను పూర్తిస్థాయి నివేదికను త్వరలో రూపొందించి ముఖ్యమంత్రికి అందిస్తానని అన్నాడు. జిల్లాలోని హేమావతితో మొదలయ్యే పర్యాటన వలయం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తితో ముగుస్తుంది. ఈ వలయంలో హేమావతి, పెనుకొండ, లేపాక్షి, గోరంట్ల, మేరెడ్డిపల్లి, మల్లె, కదిర, సోమపాళ్యం, వాయుల్పాడు, శ్రీనివాస మంగాపురం, చంద్రగిరి, తిరుపతి గుడిమల్లం, శ్రీకాళహస్తిల లోని ప్రసిద్ధి ఆలయాలు, కోటలు, రాజభవనాలు, చరిత్రక ప్రదేశాలున్నాయన్నారు. దీంతో రాబోయే సంత్సరాల్లో ఆంధ్రప్రదేశ్ ఒక ప్రధాన పర్యాటక కేంద్రంగా ఆవిర్భవించబోతున్నదన్నారు.

# డీజిల్ బిల్లుల అక్రమార్కులపై చర్యలు తీసుకోండి

**- ఎవరి సిఫార్సుతో ఒప్పంద కార్మికునికి డీజిల్ బాధ్యతలు అప్పగించారు - కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ల డిమాండ్**



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్



సమావేశానికి హాజరైన కౌన్సిల్ సభ్యులు

**కదిరి, ఆగస్టు 12 ప్రభాతవార్త**

కదిరి మున్సిపాలిటీలో డీజిల్ కొనుగోలులో కాకి లెక్కలు చూపి కోట్ల రూపాయలు అక్రమాలకు పాల్పడిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు కృపాకర్‌రెడ్డి, కళ్యాణ్, ఫయాజ్‌లు డిమాండ్ చేశారు. సోమవారం కదిరి మున్సిపాలిటీలోని నూతన కౌన్సిల్ హాల్లఓ మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కౌన్సిలర్లు కృపాకర్‌రెడ్డి, కళ్యాణ్, ఫయాజ్‌లు మాట్లాడుతూ.. గత కౌన్సిల్ సమావేశంలో రెండు కోట్ల వరకు డీజిల్ కుంభకోణం జరిగిందని, ఇందులో ఎవరెవరు సూత్రదారులు ఉన్నారో వారిపై చర్యలు తీసుకోవాలని, డీజిల్ బిల్లులు ఎ ప్పుడు ఎం త మేర నిధులు కాజేశారో వివరాలను ఇవ్వాలని అధికారులను కోరారు. ఇప్పటి వరకు అందుకు సంబంధజంచిన వివాలను ఇవ్వకపోవడంపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న డీఈ చిత్తు కాగితంలో డీజిల్ బిల్లులు డ్రాచేసినట్లు సభ్యులకు అందజేయడంతో సభ్యులు డిఈపై అసహనం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో పర్మినెంట్ ఉద్యోగులు ఉన్నప్పటికీ ఒప్పంద కార్మికులు విధులు నిర్వహిస్తున్న రామ్మోహన్‌రెడ్డికి ఎవరి సిఫార్సుతో లక్షల రూపాయల డీజిల్ బిల్లులు జారీ చేసే బాధ్యత అప్పగించారంటూ అధికారులను కౌన్సిలర్లు నిలదీశారు. దీనిపై కమిషనర్ కిరణ్‌కుమార్ కలగజేసుకుని రెండు రోజుల్లో డీజిల్ బిల్లులకు చెందిన బిల్లులు పూర్తి వివరాలను తన సంతకంతో కూడిన పత్రాన్ని అందిస్తామనడంతో కౌన్సిలర్లు శాంతించారు. రామ్మోహన్‌రెడ్డి ఒప్పంద కార్మికునికి ఇవ్వడం తనకు తెలియదని ఎన్నికల బదిలీల్లో భాగంగా తాను ఇక్కడకు వచ్చానని, డీజిల్ బిల్లుల కుంభకోణంలో పూర్తి స్థాయిలో విచారించి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. అజెండా అంశాలు, క్లుప్తంగా వివరించకుండా సభ్యులను మభ్య పెట్టే విధంగా ఇవ్వడంపై కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీకి అవసరమగు పరికరాలు, వీల్ చైర్స్, పుష్‌కార్ట్స్ తదితర వాటి వివరాలతో టెండర్లు ఏఏ కంపెనీల వారు పాల్గొన్నారని వివరాలను పొందు పర్చకపోవడం కేవలం నిధులు ఎంత మేర అవసరమో వాటిని ఆమోదం చేయడానికి అజెండాలో పొందు పర్చడానికి అధికారులు కనపడని దోపిడికి తెర లేపారని సభ్యులు ఆరోపించారు. 26వ వార్డు కౌన్సిలర్ ఫయాజ్ మాట్లాడుతూ.. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చొరవతో కాలువల్లో పూడిక తీత కార్యక్రమాలు పూర్తి స్థాయిలో చేపట్టడంతోపాటు పారిశుద్య నివారణకు ప్రత్యేకచర్యలు తీసుకున్నారని, అయితే కొన్ని వార్డుల్లో సిబ్బంది సక్రమంగా నిర్వహించడం లేదన్నారు. షిప్పింగ్ యంత్రం ఎక్కడుందో తెలియదని, షిప్పింగ్ యంత్రానికి వెంటనే మరమ్మత్తులు చేయించి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలు ప్రబలకుండానే మున్సిపాలిటీలోని 36 వార్డుల్లో ఫాగింగ్, అన్ని రకాల కెమికల్స్ కలిపి చేయించాలని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. కమిషనర్ కిరణ్‌కుమార్ స్పందించి కచ్చితంగా సభ్యులు అందించిన సూత్రాలు పాటిస్తామని తెలిపారు. మున్సిపాలిటీకి సంబంధించి రూముల టెండర్ల విషయంలో 30 సంవత్సరాలుగా కొందరి చేతుల్లో ఉన్నాయని, వారు మున్సిపాలిటీకి తక్కువ బాడుగలను చెల్లిస్తూ పెద్ద మొత్తంలో బినామీ పేర్లతో బాడుగలు తీసుకుంటున్నారని, రెండు సంవత్సరాల క్రితమే కౌన్సిల్ ఆమోదించిన కమిటీ నివేదికలు అందజేసిందని వాటిని ఇప్పటి వరకు ఏ మాత్రం పరిశీలించకుండా బుట్టదాఖలు చేసి రూముల్లో ఇప్పటికీ ఉన్నప్పటికీ కొన్ని రూములను టెండర్లు పిలవడం ఎంతవరకు సమంజసం అన్నారు. వెంటనే రూములను ఖాళీచేయించిన అనంతరం టెండర్లను పిలవాలని, అలాకాకుండా టెండర్లను పిలిస్తే అధికారులపై క్రిమినల్‌చర్యలు తప్పవని ఫయాజ్ హెచ్చరించారు. మున్సిపాలిటీకి సంబంధించి వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ఎంబుక్కులు, వివిధ రకాల ఫైళ్లు చైర్‌పర్సన్ నివాసంలో ఎందుకు ఉంచారంటూ అధికారులను కౌన్సిలర్లు కృపాకర్, ఫయాజ్ నిలదీశారు. అధికారులు సమాధానం ఇవ్వకుండా మీన మేశాలు లెక్కించారు. వెంటనే ఫైళ్లను తెప్పించి కార్యాలయంలో ఉంచాల్సిన బాధ్యతపై కమిషనర్‌పై ఉందన్నారు. అంతకంటే ముందు అజెండా మొత్తం 55 అంశాలను పొందు పర్చగా అందులో 17, 42, 43, 44, 45, 46, 50, 51, 52 అంశాలను సభ్యులు వాయిదా వేయగా, 20, 22, 31, 33 అంశాలను ఆమోదం తెలపకుండా మిగతా అంశాలను సభ్యులు ఆమోదించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, రహదారుల శాఖ అధికారులు, ఇరిగేషన్ అధికారులు పట్టణ సిఐ బివి.నారాయణరెడ్డిలు పాల్గొన్నారు.

## ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి




ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 12 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని జె.సి నివాసంలో సోమవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తాడిపత్రి నియోజకర్గంలోని నీటిపైపులైన్లు, సంపులు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, పంప్‌హౌస్‌లు, జీఎల్‌ఎస్‌ఆర్, జెసిఎన్‌ఆర్ పైపులైన్, సత్యసాయి పైపులైన్లకు సంబంధించిన పలు అంశాల గురించి ఆయన అధికారులతో చర్చించారు. ఎక్కడా తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూడాలన్నారు. ఎక్కడైనా తాగునీటి సమస్య నెలకొంటే వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించి ప్రజలకు తాగునీటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని ఆయన ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు సూచించారు.

## డ్రైనేజి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రి అర్బన్, ఆగస్టు 12 ప్రభాతవార్త**



తాడిపత్రి పట్టణంలోని నంద్యాలరోడ్డు, సిపిఐ కాలనీలో జరుగుతున్న డ్రైనేజి పనులను సోమవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తున్న జరుగుతున్న డ్రైనేజి పనులను పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులకు తెలియచేశారు. ఎమ్మెల్యే వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

డ్రైనేజి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

## నూతన తహశీల్దార్‌కు సత్కారం



తహశీల్దార్‌ను సన్మానిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

**యాడికి, ఆగస్టు 12 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డిని ఎంఆర్‌పిఎస్ నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. మండలంలోని ఎస్‌సి, ఎస్‌టిల సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేస్తారని తాము ఆశిస్తున్నట్లు ఏపి ఎంఆర్‌పిఎస్ తాడిపత్రి తాలూకా అధ్యక్షులు బండి మహేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేంద్ర, మస్తాన్, వెంకటేష్, రాము, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేయండి



ప్రతిజ్ఞ చేస్తున్న సర్పంచులు

**యల్లనూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త**

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపిడిఓ వీరాజు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సర్పంచులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ 2024-25కు సంబంధించి పనులు ఎలా చేయాలి అనే అంశంపై శిక్షణ ఇచ్చారు. గ్రామ పరిపాలనకు సంబంధించి అంశాలు, విధుల నిర్వహణ, సర్పంచుల బాధ్యతలు తదితర అంశాలపై సర్పంచులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రామాంజులరెడ్డి, నాగమహేశ్వర్‌రెడ్డి, పెద్దనాగరాజు, ప్రభాకర్‌రెడ్డి, నారాయణస్వామి, శారద, పంచాయతీ కార్యదర్శులు గీత, ఉమాదేవి, భాగ్యలక్ష్మి, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించండి



పల్లెను సన్మానిస్తున్న ఎస్‌ఎంసి ఛైర్మెన్

**ఓబుళదేవరచెరువు, ఆగస్టు 12, ప్రభాతవార్త**

పాఠశాలల్లో విద్యార్థులకు మెరగున సౌకర్యాలు కల్పించాలని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మెన్‌లకు సూచించారు. ఓడీచెరువు మ ండలంలోని పలువురు ఛైర్మెన్‌లు సోమవారం పుట్టపర్తి పల్లె క్యాంపు కార్యాలయంలో పల్లెను కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ.... విద్యార్థుల తల్లిదండ్రులు మీపై గురుతర బాధ్యతను ఉంచారన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మాజీ మంత్రి పల్లె, మాజీ జడ్పీటిసి సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ అంజినప్ప, మాజీ కన్వీనర్ రామానాయుడు, రైతు సంఘం నాయకు అంజిన్‌రెడ్డి, టిడిపి నాయకులు ఇద్దే రఘునాథరెడ్డి, షబ్బీర్; చాంద్‌బాష, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణా కార్యక్రమం



శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులు

**అమడగూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు అమడగూరు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం నుండి శిక్షణా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా కార్యక్రమాలు మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఎంపిడిఓ అశోక్‌కుమార్‌రెడ్డి, మునెప్పల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ విధులు, శానిటేషన్, కమ్యూనిటీ, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ, వీధిదీపాల నిర్వహణ, ఘనవ్యర్థపదార్థాల నిర్వహణపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు చంద్ర, నాగరాజు, నరేంద్ర, సునియాబేగం, జానకి, సర్పంచులు షబ్బీర్, లక్ష్మీనరసమ్మ, సరస్వతమ్మ, సురేందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, నరసమ్మ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను సన్మానించిన ఎంపిపి



తహశీల్దార్‌ను సన్మానించిన దృశ్యం

**యల్లనూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త**

యల్లనూరు మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన నాగరాజును సోమవారం ఎంపిపి గంగాదేవి సన్మానించారు. స్థానిక కార్యాలయంలో తహశీల్దార్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియచేశారు.

## మండలంలోని చెరువులకు సాగునీరు ఇవ్వండి



వినతిపత్రం అందచేస్తున్న రైతు సంఘం నాయకులు

**పుట్లూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త**

పుట్లూరు మండలంలోని చెరువులకు సాగునీరు ఇవ్వాలని ఏపి రైతు సంఘం, కౌలురైతు సంఘం నాయకులు సోమవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అంద చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలోని సుబ్బరాయ సాగర్, పుట్లూరు చెరువు, కోమటికుంట్ల చెరువు, గరుగుచింతపల్లి చెరువు, మండ లానికి సమీపంలో వున్న బొప్పేపల్లి చెరువులకు సాగునీరు ఇవ్వాలన్నారు. గత కొంతకాలంగా అరకొర వర్షాలు పడుతూ సరైన వర్షపాతం లేకపోవడంతో బోర్లలో నీటి మట్టం తగ్గిపోయి రైతులు సాగుచేస్తున్న పంటలు ఎండిపోయాయన్నారు. ఈ సమస్యను దృష్టిలో వుంచుకుని ఎగువ ప్రాజెక్టుల నుండి నీరు మళ్లించి పుట్లూరు మండలంలోని చెరువులను నింపాలన్నారు. రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు ఎకరాకు 20 వేల రూపాయల నష్టపరిహారం ప్రభుత్వం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజినేయులు, ఏపి రైతు సంఘం పుట్లూరు మండల గౌరవాధ్యక్షులు టి.బాలగురయ్య, మండల ఉపాధ్యక్షులు చిన్నికృష్ణుడు, మండల కార్యదర్శి సత్తార్‌గోపాల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాలకృష్ణ, రైతు సంఘం మండల కమిటీ సభ్యులు ఓబుల్‌రెడ్డి, నాగమణేంద్ర, రైతులు అంకిరెడ్డి, ఆంజనేయులు, ఓబులేసు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేసిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్‌ఎఫ్



సమావేశంలో మాట్లాడుతున్న వేమా యాదవ్

**కదిరి, ఆగస్టు 12 ప్రభాతవార్త**

స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేసి ఉద్యమం నడిపిన ఏకైక ఉద్య మం నడిపిన ఏకైక సంఘం ఏఐఎస్‌ఎఫ్ అని ఏఐఎస్‌ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.వేమా యాదవ్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏఐఎస్‌ఎఫ్ 89వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేమ యాదవ్ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉద్యమాల్లో ఉద్భవించిన సమరశీల ఉద్యమాల సారధి, సూర్యుడు అస్తమించని బ్రిటీష్ పాలకుల నుంచి మన దేశాన్ని విముక్తి చేయడానికి బ్రిటీష్ పాలకులను తరిమికొట్టి స్వాతంత్ర్య ఉద్యమంలో దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసి ఉద్యమాన్ని నిర్మించిన ఏకైక సంఘం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ అని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం మా జన్మ హక్కు అని భారతజాతి వెలుగెత్తి నినదిస్తున్న తరుణంలో పొత్తిళ్లలోని పిడిళ్లను బిగించి 1946 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నో నగర్‌లో బెనారస్ విశ్వ విద్యాలయంలో ఉరికొయ్యలను ముద్దాడి దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ స్ఫూర్తిగా ఆవిర్భవించిందని నాటి నుంచి నేటి వరకు దేశాన్ని ప్రగతి పతం వైపు నడిపించడానికి సంక్షేమ వసతి గృహాల్లో, పాఠశాలల్లో, కళాశాలలో విద్యార్థులు పడుతున్న సమస్యల పరిష్కారం కోసం, అమ్మాయిలపై జరుగుతున్న ఈవ్ టీజింగ్ ర్యాగింగ్ అగాయిత్యాలకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు శేష మహేంద్ర, సిపిఐ పట్టణ కార్యదర్శి లియాకత్, నాయకులు మధునాయక్, అశోక్, గణేష్, సాయి, రాజేష్, మూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్‌టి హోదాను పునరుద్ధరించండి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**యల్లనూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త**

రాజకీయ నాయకుల అనాలోచిత నిర్ణయాల వల్ల తాము తమ హక్కులను కోల్పోయామంటూ మండల వాల్మీకి సంఘం నేతలు సోమవారం ప్రజాసమస్యల పరిష్కారవేదికలో తహశీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్‌టిల్లో వున్న తమను మైదాన ప్రాంతము, ఏజెన్సీ ప్రాంతం అంటూ విడదీసి తమను బిసిల్లో చేర్చి అన్యాయం చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. నాటి నాయకుల అనాలోచిత నిర్ణయాల వల్ల మేము కోల్పోయిన హక్కును కల్పించాలంటూ వారు అధికారులకు విన్నవించారు. దీనిపై స్పందించిన తహశీల్దార్ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర కార్యదర్శి దొడ్లో హనుమంతు, మండల అధ్యక్షులు పవన్‌కుమార్, ఉపాధ్యక్షులు బొప్పేపల్లి ఓబులేసు, రామాంజినేయులు, యూత్ విభాగం ఉపాధ్యక్షులు మారుతిప్రసాద్, సుబ్బయ్య, ప్రసాద్, శ్రీహరి, పలువురు వాల్మీకి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదాన కార్యక్రమం



భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**పుట్లూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత 43 సోమవారాలుగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆలయం అభివృద్ధి చేయడానికి గాను ప్రతి సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు ఆర్.ఓబులేసు, కె.రామేశ్వర్‌రెడ్డి, ఎంవి సుబ్బయ్య, బిజెపి శింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందూ శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## కార్యదర్శుల నూతన మండల కమిటీ అధ్యక్షులుగా రమణప్పనాయుడు



మండల కార్యదర్శుల అధ్యక్షులుగా ఎంపికైన రమణప్పనాయుడు

**నల్లచెరువు, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని అభివృద్ధి కార్యాలయం నందు సోమవారం మండల కార్యదర్శుల సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా రమణప్ప నాయుడును ఏకగ్రీవంగా ఎను న్నకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా నరేష్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా వసుంధర, కోశాధికారిగా షబ్బీర్, ఉపాధ్యక్షులుగా గంగాధర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రమణప్పనాయుడు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి ఎంపికకు సహకరించిన తోటి కార్యదర్శులకు ధన్యవాదాలు తెలిపారు. పంఛాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీకి పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు నాగేశ్వర్‌రెడ్డి, విజయ్, గోపిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇంటి పట్టాఇవ్వాలి



వినతిపత్రం అందచేస్తున్న సిపిఎం నాయకులు

**ఓబుళదేవరచెరువు, ఆగస్టు 12, ప్రభాతవార్త**

ఇళ్ళు లేని, అర్హులైన నిరుపేదలకు ఇంటి పట్టా ఇవ్వాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళనా కార్యక్రమం నిర్వహించారు. అంతే కాకుండా మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. టాయిలెట్లు లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణం వాటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- డాక్టర్ లోకేష్‌కుమార్**



ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్

**యల్లనూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త**

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలని డాక్టర్ లోకేష్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారంనప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండా వుండేలా అవగాహన కల్పించాలన్నారు. అలాగే దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దోమతెరలవాడకం గురించి తెలియచేశారు. మలేరియా, డెంగ్యూ తదితర జ్వరాల బారినపడకుండా జాగ్రత్తలు తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వర్‌రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## జిఓ నెంబర్ 117ను వెంటనే రద్దు చేయాలి



ఎంఇఓకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**యాడికి, ఆగస్టు 12 ప్రభాతవార్త**

విద్యావ్యవస్థలో జిఓ నెంబర్ 117ను వెంటనే రద్దు చేయాలని మండల ఏపిటిఎఫ్ నాయకులు సోమవారం మండల విద్యాధికారి కాశెప్పకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల సలహాలు, సూచనలు పాటించకుండా విద్యాశాఖలో సర్దుబాటు ప్రక్రియను ప్రారంభించడం ఉపాధ్యాయులను అయోమయానికి గురిచేస్తోందన్నారు. జిఎం నెంబర్ 117 అసంబద్ధమైనదని చెప్పిన మంత్రి నారా లోకేష్ ఇదే జిఓను ఆధారంగా చేసుకుని సర్దుబాటు ప్రక్రియ ఎలా చేస్తారని ఉపాధ్యాయులు వాపోయారు. మండలంలో దాదాపు 40-50 మంది ఉపాధ్యాయులు మిగులుగా చూపెడుతున్నారని ఇంత మందిని ఎక్కడ సర్దుబాటు చేస్తారని ఇది అసాధ్యామని ఈ జిఓ కొనసాగితే భవిష్యత్తులో డిఎస్‌సి రిక్రూట్‌మెంట్ జరగడం ప్రశ్నార్థకంగా మారుతుందని ఏపిటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. వినతిపత్రం అందచేసిన వారిలో జయప్రసాద్‌రావు, కార్యదర్శి నబీరసూల్, విశ్వనాథ్, బండి రామాంజినేయులు, చంద్రశేఖర్, రాజారెడ్డి, నరసింహులు, కృష్ణమూర్తి, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మండల ఎంపిడిఓగా శకుంతల బాధ్యతలు స్వీకరణ



శకుంతలకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యాలయ అధికారులు, సిబ్బంది

**నల్లచెరువు, ఆగస్టు 12, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని మండఅ అభివృద్ధి కార్యాలయం నందు సోమవారం నల్లచెరువు మండల ఎంపిడిఓగా బి. శకుంతల బాధ్యతలు చేపట్టడం జరిగింది. తొలుత మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎన్నికలు విధులో భాగంగా కర్నూలు జిల్లాకు వెళ్ళారు. ప్రక్రియ ముగిసిన అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యధాస్థానంకు వచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ సమస్యలు పరిష్కారం కోసం కార్యాలయంకు విచ్చేసేవారిపట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలనీ, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యల పరిష్కారంకు కృషి చేయాలన్నారు. ఎంపిడిఓ శకుంతల తిరిగి బాధ్యతలు చేపట్టడంతో అధికారులతో పాటు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. పలువురు నాయకులు, ప్రజలు ఎంపిడిఓను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి నసీమా, ఏఓ రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, సమీర్, శ్రీనివాసులు, పంఛాయతీ సెక్రెటరీలు వసుంధర, రమణప్పనాయుడు, గోపినాథ్, సర్పంచ్‌లు పంఛరత్నమ్మ, స్వర్ణలత, గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

